



# కరపత్రం

SINCE 2014

బుధవారం ఫిబ్రవరి 05 2025 | సంపుటి :0 | సంచిక : 114బి | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

# కేంద్రానికి కులగణన దారి చూపిస్తుంది

## కులగణనతో చరిత్ర సృష్టించాం : సీఎం రేవంత్‌రెడ్డి




తెలంగాణలో కులగణన కేంద్రానికి దారి చూపిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. 56 శాతం బీసీలు, 17.5 శాతం ఎస్సీలు మొత్తం 73.5 శాతం ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రధానిపై కూడా ఒత్తిడి పెరుగుతుందని.. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నామని తెలిపారు. సభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ భవిష్యత్‌లో ఎప్పుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్ అవుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించామని.. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏక సభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం వెళ్తామని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదన్నారు. వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదని.. ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. కులగణన రాజకీయం కోసం చేయడం లేదు ఈ డాక్యుమెంట్ ను డెడికేటెడ్ కమిషన్ తీసుకుటుందని.. కమిషన్ తగిన నిర్ణయం తీసుకొంటుందన్నారు.

మిగతాది 2లో

- **బీసీలకు 42% రిజర్వేషన్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ఎస్, బీజేపీ కూడా సిద్ధమా? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.**
- **కులగణన లెక్కల పై పారదర్శకత: కులగణన ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 70 లక్షలకు పైగా ఉందని, తమ నివేదిక పూర్తిగా పారదర్శకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.**
- **మోదీపై విమర్శలు: 2021లో జరగాల్సిన జనగణన ఇప్పటికీ మొదలు పెట్టలేదని, ప్రధాని మోదీకి జనాభా లెక్కలు చేయడం ఇష్టం లేదని ఆరోపించారు.**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి బీఆర్ఎస్, బీజేపీ కూడా సిద్ధమా ? అని వాల్ విసిరారు. కులగణన సర్వేపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. 2011 నుంచి తెలంగాణలో అధికారిక జనాభా లెక్కలు లేవన్నారు.

మిగతాది 2లో




## హిందూ బీసీలు..ముస్లీం బీసీలు ఉంటారా?.. సర్వే చూసి బాధపడ్డాం: పాయల్ శంకర్

### తెలంగాణ బీసీ గణనపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు



- బీసీల సంఖ్య తగ్గింపుపై అసంతృప్తి: తెలంగాణ జనాభా 4 కోట్లు అని ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉన్నా, 38 లక్షల మందిని తక్కువగా చూపించారని పాయల్ శంకర్ ఆరోపించారు.
- కులగణనపై సందేహాలు: హిందూ బీసీలు, ముస్లీం బీసీలు అనే వర్గీకరణపై ప్రశ్నించారు. కుల గణన న్యాయంగా, పగడ్బందీగా జరగాలని డిమాండ్ చేశారు.
- రాజకీయ అన్యాయం: బీసీలకు గెలవలేని సీట్లు కేటాయించడం అన్యాయమని, 60% జనాభా ఉన్న బీసీలకు రాజకీయ న్యాయం ఎక్కడ? అని నిలదీశారు.

2లో

## అసెంబ్లీలో 42శాతం రిజర్వేషన్లు బిల్లు పెడుతరేమో అనుకున్నం : కేటీఆర్



- 42% రిజర్వేషన్లపై అసంతృప్తి: అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం వల్ల 42% బీసీ రిజర్వేషన్ల బిల్లు పెడతారని భావించామని, కానీ చివరకు సర్వే రిపోర్ట్ మాత్రమే ఉంచారని కేటీఆర్ విమర్శించారు.
- సమగ్ర కుటుంబ సర్వే డేటా: 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 1.85 కోట్లు, అంటే 61% బీసీ జనాభా ఉందని కేటీఆర్ తెలిపారు.
- నివేదికపై వ్యతిరేకత: కాంగ్రెస్ ఎమ్మెల్సీ కూడా ప్రభుత్వ నివేదిక తప్పుల తడక అని పేర్కొనడంతో పాటు దాన్ని తగలబెట్టాలని సూచించాడని కేటీఆర్ విమర్శించారు.

ప్రభుత్వం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తే.. 42శాతం రిజర్వేషన్ల బిల్లు పెడుతున్నరేమో అనుకున్నామని.. చివరకు ఏదో సర్వే రిపోర్ట్‌ని పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. అసెంబ్లీలో బీసీ కుల గణన నివేదికపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'ముఖ్యమంత్రి చారిత్రాత్మకమైన ప్రత్యేక శాసనసభ సమావేశాల్లో కామారెడ్డి డిక్లరేషన్ తరహాలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి బిల్లు ప్రవేశపెడతారేమోనని.. ఆ బిల్లును శాసనసభలో ఆమోదింప చేసి.. చట్టబద్ధత కల్పిస్తారేమోనని రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ, ముఖ్యమంత్రి లేచి నాలుగు పేర్లు చదువుతున్నారు. మీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదు. ఎందుకంటే రేవంత్‌రెడ్డి గారు మీరే చెప్పారు' అంటూ విమర్శించారు.

రేవంత్ ప్రసంగం యూట్యూబ్‌లో ఉంది..

'సమగ్ర కుటుంబ సర్వే జరిగినప్పుడు.. తమరిచ్చిన ఉపన్యాసం యూట్యూబ్‌లలో, అన్ని టీవీల్లో ఉంది. ఆ రోజు ఏమన్నరు ?

మిగతాది 2లో

## డ్రగ్స్ కేసులో నన్ను ఇరికించేందుకు మస్తాన్ సాయి, శేఖర్ బాషా యత్నం: లావణ్య



హైదరాబాద్: డ్రగ్స్ కేసులో నిందితురాలిగా ఉన్న లావణ్య మరోసారి నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. శేఖర్‌బాషాపై ఆమె ఫిర్యాదు చేశారు. డ్రగ్స్ కేసులో తనను ఇరికించేందుకు మస్తాన్‌సాయి, శేఖర్‌బాషా యత్నిస్తున్నారని లావణ్య పేర్కొన్నారు. ఆడియో సంబంధిత ఆధారాలను పోలీసులకు ఆమె అందజేశారు.

2లో

## ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన..



ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణ కమిషన్ సారాంశంపై సీఎం ఈ ప్రకటన చేశారు. మూడు గ్రూపులుగా ఎస్సీలను వర్గీకరించాలని కమిషన్‌కు రెఫర్ చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సీల్లో మొత్తం 59 ఉపకులాలను వర్గీకరణ కమిషన్ గుర్తించిందని చెప్పారు. ఎస్సీ కులాలను గ్రూప్ -1, 2, 3గా వర్గీకరించాలని సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. గ్రూప్-1లోని 15 ఉపకులాలను ఒకశాతం రిజర్వేషన్‌కు సిఫారసు చేసిందన్నారు.

గ్రూప్-1లోని 15 ఉపకులాల జనాభా 3.288శాతంగా ఉండగా.. గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉప కులాలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ల కోసం సిఫారసు చేశామన్నారు. గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉప కులాల జనాభా 62.748 శాతంగా ఉన్నారని.. గ్రూప్-3లోని ఎస్సీ ఉపకులాలకు 5శాతం రిజర్వేషన్లకు సిఫారసు చేసినట్లు చెప్పారు. ఈ గ్రూప్-3లోని 26 ఉప కులాల జనాభా 33.963శాతంగా ఉన్నట్లు సీఎం వివరించారు. అంతకు ముందు ఇక ఎస్సీ వర్గీకరణకు శాసనమండలి ఆమోదం తెలిపింది. వర్గీకరణకు ఆమోదం అనంతరం శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది.

## భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాలకు కుల గణన సర్వే రోడ్‌మ్యాప్‌లాంటిది : మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాలకు కుల గణన సర్వే రోడ్‌మ్యాప్‌లాంటిది మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సభలో కుల గణన సర్వే నివేదికను సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా చర్చ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. 1931 సరైన నివేదికలు లేవన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే నివేదిక ఇవాళ అసెంబ్లీకి వచ్చిందన్నారు. సమాచారానికి



సంబంధించి ఇంకా ఏమైనా సర్వే చేయాల్సి ఉంటే.. ఇంకా బలహీన వర్గాలకు న్యాయం చేసేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని సభ్యులను కోరారు.

ప్రతీది రాజకీయం చేయొదని.. ఇది బలహీన వర్గాల ఆకాంక్ష అని పేర్కొన్నారు. తెలంగాణ బలహీన వర్గాల నాయకత్వం ప్రతీ జిల్లాల్లో ఇవాళ స్వేచ్ఛగా.. ఆకాంక్షను సంఘాలు, మేథాలు వెలిబుచ్చాల్సిన అవసరం ఉందన్నారు. చాలాకాలంగా కుల గణన కోసం డిమాండ్ చేస్తున్న వారి ఆకాంక్ష నెరవేరిందన్నారు. జనాభా సమాచారాన్ని తీసుకొని భవిష్యత్‌లో ఆయా వర్గాలకు ఎలాంటి న్యాయం చేయాలో చేస్తామన్నారు. బలహీన వర్గాల శకం నేటి నుంచి ప్రారంభమైందన్నారు. భవిష్యత్‌లో వారి అభ్యున్నతి కోసం పాటుపడుతామన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన నివేదిక ఈ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు.

బలహీన వర్గాల తరఫున గొంతెత్తి.. వారికి న్యాయం చేయాలని చెప్పే ప్రతి రాజకీయ పార్టీ స్వాగతించి.. భవిష్యత్ ప్రణాళికలకు సలహాలు ఇచ్చి దీన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు. నివేదికపై చర్చించి సూచనలు ఇచ్చి రోడ్‌మ్యాప్‌ను నిర్ణయిస్తే.. భవిష్యత్‌లో అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామన్నారు. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్ర వివరాల సేకరణ జరిగిందని.. బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉందన్నారు.

# అసెంబ్లీలో 42శాతం రిజర్వేషన్లు బిల్లు పెడుతరేమో అనుకున్నం : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఆ ముఖ్యమంత్రి సర్వే పెడితే ఎవరు పడితే వాళ్లు మీ ఇంటికి వచ్చే వివరాలు అడిగితే ఇచ్చేస్తారా..? అని మాట్లాడిందే రేవంత్‌రెడ్డి. మీరు చెప్పిన మాటలనే ఎన్యుమరేటర్లకు చూపించి వివరాలు ఇవ్వమని చెప్పారు. 57 రకాల వివరాలు అడుగుతున్నరు.. ఎట్లిస్తం ? అని మీరే అన్నరు. ఎవరు పడితే వారికి ఇచ్చేస్తామా? అన్నరు. అదే చూపించి ప్రజలు అడిగారు. వాస్తవం ఏంటంటే.. సమగ్ర కుటుంబ సర్వే 2014లో జరిగింది. శాంతికుమారి, రామకృష్ణారావు, సందీప్‌కుమార్ సుల్తానియా ఉన్నారు. అప్పుడు ఉన్నది ఇదే అధికారులు.. వేరే ఎవరో లేరు. రికార్డు ప్రకారం మాట్లాడుతున్నాను. సమగ్ర కుటుంబ సర్వేను చేయించింది ప్రభుత్వమే.. చేసింది ప్రభుత్వ అధికారులే. అది ఖచ్చితంగా అఫీషియల్ డాక్యుమెంట్. అందులో ఖచ్చితంగా ఓపెన్‌గా వెబ్‌సైట్‌లోనే పెట్టాం' అన్నారు. బీసీల జనాభా సంఖ్య సమగ్ర సర్వేలో ఉంది..

'అసెంబ్లీలో కాదు.. చాటుమాటుగా కాదు.. పారదర్శకంగా వెబ్‌సైట్‌లో పెట్టాం. అదే పాయల్ శంకర్ వివరాలు తీసుకున్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఏం ఉన్నది. కేసీఆర్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏంటంటే.. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న కుటుంబాల సంఖ్య కోటి మూడు లక్షల 95వేల కుటుంబాలు. పాల్గొన్న ప్రజలు 3.68కోట్లు. 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటిని ఎన్యుమరేట్ చేశాం. ముఖ్యమంత్రి ఎంత తప్పుదోవ పట్టిస్తున్నారంటే.. ఇంతకు మించి టాపిక్ లేదు. మా ప్రభుత్వం గతంలో చేసిన పని గురించి.. అనుమానాలు తలెత్తే విధంగా మాట్లాడరో దాని గురించి చెప్పాల్సిన అవసరం ఉంది. సీఎం బీసీల సంఖ్య అందులో ఎంత? అని అడుగుతున్నారు. ఆ నాడు బీసీల సంఖ్య సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 1,85,61,856గా ఉంది. 51శాతం బీసీలు.. అది కాకుండా ముస్లిం సామాజిక వర్గంలో ఉండే బీసీలను 10శాతం కలుపుకుంటే.. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 61శాతం ఉండేది. శ్రీనివాస్ యాదవ్ సరిగ్గా చెప్పారు' అన్నారు.

నివేదికను తగలబెట్టాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ చెబుతున్నడు..

'ఈ నివేదిక అంతా తప్పుల తడక అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగలబెట్టాలని చెబుతున్నడు. రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు చెబుతున్నయ్. సమగ్ర కుటుంబ సర్వేలో 1.85కోట్లు ఉన్న బీసీలు ఎట్లా 1.64లక్షలకు తగ్గారు.. 51శాతం 46శాతం ఎట్లయ్యిందని అడుగుతున్నరు. శంకర్ అన్న కూడా అదే అడిగిండు.. అందులో తప్పు ఏముంది. ఆయనే కాదు.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మాట్లాడుతున్నడు. మీరిచ్చిన నివేదికను తగలబెట్టాలని చెబుతున్నడు. శాసనసభ సమావేశం ప్రత్యేకంగా పెడితే.. ఇవాళ మీరేం కొత్తగా ఏం చెప్పారు. మీరు చెప్పిందే మొన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో చెప్పారు. సబ్‌కమిటీ చైర్మన్‌గా చెప్పిన లెక్కలన్నీ.. సీఎం ఇవాళ చెప్పారు. ఎందుకు ఇవాళ సభ పెట్టారు? 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు తెస్తారని మేం అనుకున్నాం. మీరు చెప్పినట్లు 56శాతం బీసీలు ఉంటే.. వారికి బీసీ సబ్ ప్లాన్ తెస్తరేమోనని అనుకున్నాం. ఏమీ తేకుండా.. ఇవాళ నివేదికన సభలో పెట్టామంటే.. చరిత్ర అని చెప్పుకుంటే కాదు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని' కేటీఆర్ డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ కేసులో నన్ను ఇరికించేందుకు మస్తాన్ సాయి, శేఖర్ బాషా యత్నం: లావణ్య

మొదటి పేజీ తరువాయి

140 గ్రాముల డ్రగ్స్ తన ఇంట్లో పెట్టి ఇరికించేందుకు చూస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మస్తాన్‌సాయి యువతులు, వివాహితలకు డ్రగ్స్ ఇచ్చి, లైంగికవాంఛ తీర్చుకుంటూ వీడియోలను చిత్రీకరిస్తున్నాడని లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే నార్సింగి ఠాణాలో కేసు నమోదైన విషయం తెలిసిందే. మస్తాన్‌సాయి గతంలో హైదరాబాద్, విజయవాడలో నమోదైన డ్రగ్స్ కేసుల్లో నిందితుడు. సినీ నటుడు రాజ్‌తరుణ్ తనను పెళ్లి పేరిట మోసగించాడని లావణ్య గతంలో నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వివాదంలోనే మస్తాన్‌సాయి వ్యవహారం బయటకొచ్చింది. లావణ్య రెండు డ్రగ్స్ కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు.

# పవన్ కల్యాణ్‌లా తెలంగాణలో ప్యాకేజి స్టార్ పుట్టుకొచ్చాడు.. తీన్మార్ మల్లన్నపై కేఏ పాల్ సెటైర్లు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీలో ప్యాకేజి సార్టు పవన్ కల్యాణ్, షర్మిలాగే తెలంగాణలో చిన్నోడు ఒకడొచ్చాడని అన్నారు. అతని పేరు తీన్మార్ మల్లన్న అని చెప్పారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేఏ పాల్ మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్నపై అనేక రౌడీ షీటర్లు ఉన్నాయని తెలిపారు.

వైసీపీ ఎంపీ అయిన ఆర్.కృష్ణయ్యతో రాజీనామా చేయించకముందే.. బీజేపీ ఆయన్ను తొత్తుగా వాడుకుంటుందని చెప్పానని కేఏ పాల్ తెలిపారు. అప్పుడు జగన్ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఆర్.కృష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇచ్చారని అన్నారు. అప్పుడు జగన్‌ను ఆర్.కృష్ణయ్య ప్రశంసించారని



చెప్పారు. ఇప్పుడు బీజేపీ నుంచి రాజ్యసభ సీటు పొందారని విమర్శించారు. అలాగే ఏపీలో ప్యాకేజి సార్టు పవన్ కల్యాణ్, షర్మిలాగే తెలంగాణలో తీన్మార్ మల్లన్న వచ్చాడని అన్నారు. నేను బీసీని అని పాట పాడుతూ.. ఆర్.కృష్ణయ్యతో కలిసి 80 కోట్లు ఖర్చు పెట్టి మరీ నిన్న మీటింగ్ పెట్టాడని అన్నారు. మన బడుగు బలహీనవర్గాలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు.

ఆర్.కృష్ణయ్య మేం బిచ్చగాళ్లమా? బిచ్చగాళ్లమా అన్నాడని.. కానీ చంద్రబాబును బిచ్చం అడిగాడని.. కేసీఆర్‌ను అడిగాడని.. వైసీపీ అడిగాడని కేఏ పాల్ తెలిపారు. ఇప్పుడు బీజేపీ నేతలను బిచ్చం అడిగి బీసీలను తాకట్టు పెట్టాడని విమర్శించారు. ఆయన శిష్యుడే ఆర్.కృష్ణయ్య అని ఆరోపించారు. దానికి రుజువే నిన్న తెలంగాణలో జరిగిన బీసీల మీటింగ్ అని స్పష్టం చేశారు.

బీసీలారా.. 60 శాతం ఉన్న మనం అమ్ముడుపోవాలా అని కేఏ పాల్ ప్రశ్నించారు. మీకు ఎవరికీ అమ్ముడుపోని నేను ఉన్నానని స్పష్టం చేశారు. చిరంజీవిలా కాంగ్రెస్‌కు.. పవన్‌కల్యాణ్‌లా బీజేపీ, టీడీపీకి అమ్ముడుపోలేదని తెలిపారు. ఎంత పెద్ద పదవి ఇస్తానని ఆఫర్ ఇచ్చినా సరెండర్ అవ్వలేదని బయటపెట్టారు.

# రంగారెడ్డి జిల్లాలో మొదలైన పంచాయతీ ఎన్నికల రంగారెడ్డి జిల్లాలో మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి.. రిజర్వేషన్లపైనే ఉత్కంఠ

రంగారెడ్డి, ఫిబ్రవరి 4

రంగారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభమైంది. పంచాయతీ ఎన్నికలు త్వరలోనే జరుగుతాయన్న ప్రభుత్వ ప్రకటనతో గ్రామాల్లో ఆశావాహుల హడావుడి మొదలైంది. రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో ఆశావాహులు కొంత అయోమయంలో ఉన్నారు. రిజర్వేషన్లు గతంలో ఉన్నవే కొనసాగుతాయా.. లేక.. మారుతాయా అన్న అంశంపైనే చర్చ జరుగుతోంది. కులగణనత సర్వే ఆధారంగానే పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఉంటాయని పలువరు భావిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయని అంచనా వేస్తున్నారు. ఆశావాహులు ఇప్పటికే గ్రామాలకు చేరుకుని తమ కార్యక్రమాలను మొదలుపెట్టారు. దీంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా పంచాయతీ ఎన్నికలపైనే చర్చ జరుగుతోంది.జిల్లావ్యాప్తంగా 531 గ్రామపంచాయతీలురంగారెడ్డి జిల్లాలోని కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు పోగా ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 531 గ్రామ



పంచాయతీలు ఉన్నాయి. జిల్లా శివారు ప్రాంతాలతో పాటు కొత్తూరు, షాద్‌నగర్, ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోకి వెళ్లిపోయాయి. కొత్తగా చేవెళ్ల, షాద్‌నగర్‌లు మున్సిపాలిటీలుగా మారడంతో జిల్లాలో 19 మండలాలే మిగిలాయి. ఈ 19 మండలాల్లో 531 గ్రామపంచాయతీలున్నాయి. ఈ గ్రామాల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా నిర్వహించటానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

## కేంద్రానికి కులగణన దారి చూపిస్తుంది

మొదటి పేజీ తరువాయి

88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చాం, 33 శాతం సీట్లు ఇచ్చామని తమకు చిత్తశుద్ధి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్టు ఇచ్చిన క్లిమిలేయర్ ను తిరస్కరించామని.. బీసీ రిజర్వేషన్ల పై కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకే కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబ్లీ కి రాని వారు అసెంబ్లీ టైం గురించి మాట్లాడుతున్నారుని విమర్శించారు. ఉదయమే సభ ప్రారంబించి వెంటనే వాయిదా వేయడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే గురించి కొంత మంది మాట్లాడుతున్నారని.. ఆ రిపోర్ట్ ఎక్కడ ఉందో కూడా తెలియదని రేవంత్ చెప్పుకొచ్చారు.

సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేసారు.. ఎలా చేసారు.. ఆ రిపోర్ట్ ఎక్కడ పెట్టారో ఎవరికీ తెలియదన్నారు. మేము ఎన్నికల కోసం కులగణన చేయలేదు..అభివృద్ధి ఫలాలు అందించడం కోసమే మా తాపత్రయం అంతా.. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ఉప ఎన్నిక గురించి మాట్లాడుతున్నారు.. సిరిసిల్ల లో కేటీఆర్ సూసైడ్ చేసుకుంటడేమో అని వ్యంగ్యంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ప్రొసీజర్ లో భాగమని రేవంత్ అన్నారు. సుప్రీంకోర్టు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయడంతో తాము ఉపఎన్నికలకు రెడీ అని కేటీఆర్ ట్వీట్ చేయడంపై రేవంత్ ఇలా స్పందించారు.

## హిందూ బీసీలు..ముస్లిం బీసీలు ఉంటారా?.. సర్వే చూసి బాధపడ్డాం: పాయల్ శంకర్

మొదటి పేజీ తరువాయి



**తెలంగాణ పోరాటంలో బీసీల పాత్ర: ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో బీసీ బిడ్డలే ముందున్నారు కానీ, ఇప్పుడు వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.**

**బడ్జెట్ వ్యయం పై విమర్శలు: బీసీలకు 3,000 కోట్లు కేటాయించి, కేవలం 15 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు.**

**బీజేపీ ఘనత: దేశంలో బీసీ వ్యక్తిని ప్రధానిగా చేసిన చరిత్ర బీజేపీదని, ఇతర పార్టీలు కులవృత్తుల కోసం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు.**

తెలంగాణలో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చూసి సంతోషించాం కానీ సర్వే చూసి బాధపడ్డామన్నారు. ప్రభుత్వ వెబ్ సైట్లలో తెలంగాణ జనాభా 4 కోట్లుగా ఉంటే 38 లక్షల మందిని తక్కువ చేసి చూపించారని విమర్శించారు. ఈ తతంగమంగా బీసీలను మోసం చేసేందుకే అని చెప్పారు. కులగణనచేసి చేతులు దులుపుకుంటామంటే ఎలా? హిందూ బీసీలు,ముస్లిం బీసీలు ఉంటారా అని ప్రశ్నించారు పాయల్ శంకర్.

మాటిచ్చాం..తొందపడ్డాం అంటే ఎలా అని అన్నారు. ఈ కులగణతో బీసీలకు న్యాయం జరుగుతుందా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆరు నెలలు లేటైనా పర్వాలేదు కానీ.. కులగణన పగడ్బందీగా చేయాలని చెప్పారు. జనాభాలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు రాజకీయ న్యాయం ఎక్కడా అని ప్రశ్నించారు.

వెనుబడిన వర్గాలకు గెలవలేని సీట్లు ఇస్తారు. అన్ని రాజకీయ పార్టీలు ఓడిపోయే సీట్లే బీసీలకు ఇస్తాయి. రాహుల్ గాంధీ మాటలకు తెలంగాణ ప్రభుత్వ తీరుకు పొంతన లేదు. బీసీలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో బీసీ బిడ్డలకు అన్యాయం జరుగుతుంది. తెలంగాణ పోరాటంలో ముందుంది బీసీ బిడ్డలే. బడ్జెట్లో బీసీలకు 3 వేల కోట్లు కేటాయించి 15 కోట్లు ఖర్చు చేశారు. ఒక బీసీని ప్రధానిని చేసిన చరిత్ర బీజేపీది. కులవృత్తులను ఆదుకుంటామని అన్నోళ్లంతా దొంగలే. కులవృత్తులను నమ్ముకున్నాం కాబట్టే ఇంకా ఎదగలేకపోయాం.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ ఓపెన్ ఛాలెంజ్

మొదటి పేజీ తరువాయి

బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్ అపోహల సంఘం అధ్యక్షుల లెక్కలు చెబుతున్నారని విమర్శించారు. అపోహల సంఘం లెక్కలు కూడా తప్పుగానే ఉన్నాయన్నారు. పాయల్ శంకర్ సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ను బట్టి అసెంబ్లీలో మాట్లాడుతున్నారని చెప్పారు రేవంత్.

కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, పద్మారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డీకే అరుణ లాంటి వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు రేవంత్. భూమి వివరాల కాలం ఉంది కాబట్టే సర్వేలో పాల్గొనలేదన్నారు.

ఇల్లిల్లు తిరిగి సేకరించిన డేటాను తప్పు అంటే ఎలా? అని ప్రశ్నించారు రేవంత్.

ప్రతిపక్షాలు ఓ డాక్యుమెంట్స్ ను సర్క్యులేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు రేవంత్. సర్క్యులేట్ అవుతున్న డాక్యుమెంట్ లోనూ తప్పుడు లెక్కలే ఉన్నాయన్నారు. వాస్తవాలను సభ ముందు ఉంచితే విమర్శిస్తున్నారని తెలిపారు.

ఈ డాక్యుమెంట్ అఫిషియలా కాదా ఆనాటి మంత్రులు చెప్పాలని ప్రశ్నించారు.

కులగణన ప్రకారం తెలంగాణ జనాభా మూడు కోట్ల 70 లక్షలకు పైగా ఉందన్నారు. మా కులగణన నివేదిక వందకు వంద శాతం పారదర్శకమన్నారు రేవంత్.

## నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే భేటీ పడావో



### ప్రైవేట్ ఆస్పత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఆస్పత్రులను సీజ్ చేస్తాం 10 సంవత్సరాల సెలబ్రేషన్ అంగన్వాడి సిడిపిఓ పద్మ భార్గవి

**కరపత్రం –జక్రాన్ పల్లి జనవరి 4**
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేషనల్ గర్ల్స్ చైల్డ్ బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాల సెలబ్రేషన్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడీ ఆర్మూర్ సిడిపిఓ పద్మా భార్గవి హాజరై మాట్లాడారు . ఆడపిల్లలు రక్షిద్దాం ఆడపిల్లను బ్రతకానిద్దాం ఆడపిల్లను ఎదగనిద్దాం అనే నినాదంతో సమావేశాన్ని ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ అన్నిటికీ ఆధారంగా ఆడపిల్లని ఆధారమని ఆమె ఉంటేనే తల్లి చెల్లి అక్క ఆంటీ అన్ని వరుసలు కలిపి ఆడపిల్లను బ్రతకనిద్దామని సూచించారు. కేవలం ఆడపిల్లలని కుటుంబం ఆధారపడి జీవిస్తుందని, ఆడపిల్ల లేకుంటే ప్రపంచం లేదన్నారు. ఆడపిల్లను చదవనిద్దాం ఆడపిల్లను రాజకీయంగా ఎదగనిద్దాం, అన్ని స్థాయిలలో ఆడపిల్లలు ఎదగనిస్తే అన్ని డిపార్ట్మెంట్లు అన్ని రంగాలు అభివృద్ధి చెందాయి అన్నారు. ఈరోజు భేటీ పడవ బేటి బచావో కార్యక్రమంలో భాగంగా లింగ నిర్ధారణ పరీక్షల గురించి వివరిస్తూ, ఆడపిల్లను చంపేయకూడదని ఆడపిల్లను బ్రతకనివ్వాలన్నారు. ఆస్పత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధించడం జరిగిందని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడము వలన గర్భంలోని శిశువు ఆడదని తెలిస్తే, ఆడవారి చంపేస్తున్నారని అన్నారు. కావున ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించిన చేయించిన వారికి జైలు శిక్ష తప్పదని అన్నారు. సెక్స్ రేషియోలో ఆడపిల్ల శాతం తగ్గిపోతుందని ఆడపిల్లని నిర్లక్ష్యం చేయవద్దని ఇద్దరినీ సమానంగా చూడాలన్నారు. నిజాంబాద్ జిల్లాలో 100 మంది మగ పిల్లలు ఉంటే 84 మంది ఆడపిల్లలు మాత్రమే ఉన్నారన్నారు.

## హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**విజయనగరం టౌన్ కరపత్రం**
విజయనగరం పట్టణంలో ఉన్న సాంఘిక సంక్షేమ విద్యార్థినుల హాస్టల్ - 3 నందు ఫుట్ పాయిజన్ జరిగింది. దీనివలన 20 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురై.. ప్రభుత్వ హాస్పిటల్ నందు ఐసియూలో జాయిన్ అయ్యారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న విద్యార్థులను ఎస్ఎఫ్ఐ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డి. రాము, సిహెచ్ వెంకటేశ్ లు మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్లో పరిస్థితి రాను రాను అగమ్య గోచరంగా తయారవుతుందని విమర్శించారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, హాస్టల్ వార్డెన్ ల నిర్లక్ష్యం కలగలిసి విద్యార్థులను ప్రాణాపాయ స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. గత వారం రోజులుగా ఎస్ఎఫ్ఐ బృందం, విద్యార్థులు హాస్టల్ వార్డెన్ కి ఎంత మొరపెట్టుకుంటున్నా ఫుడ్ మార్చకపోవడంతో నిన్నటి రాత్రి విద్యార్థులకు పెట్టిన ఆహారం వికటించడంతో దాదాపుగా 20 మంది



విద్యార్థులు హాస్పిటల్లో జాయిన్ అయ్యారని తెలిపారు. వీరి పరిస్థితి క్షీణించడంతో జనరల్ వార్డు నుంచి ఐసీయూలోకి మార్చారని తెలిపారు. ఇంతటి పరిస్థితి జరుగుతున్న ఇప్పటివరకు హాస్టల్ సంక్షేమ అధికారిని విద్యార్థులని పరామర్శించకపోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. సాంఘిక సంక్షేమ డిపార్ట్మెంట్ కూడా కనీసం స్పందన లేకపోవడం చూస్తుంటే అధికారులు రాజకీయ నాయకుల ప్రదక్షిణలే తప్ప విద్యార్థుల బాధలు పట్టనట్టు కనబడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకుల ప్రదక్షిణలు మాని విద్యార్థుల సమస్యలు పట్టించుకోవాలని తక్షణమే డిడి హాస్పిటల్లో ఉన్న విద్యార్థులని పరామర్శించి వారికి మెరుగైన సౌకర్యం అందించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంతటి ఘోరానికి కారణమైన వార్డెన్ రాధామనిపై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని, ఈ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో డి డీ ఆఫీస్ ముట్టడికి పిలుపునిస్తామని దానికి జిల్లా విద్యా యంత్రాంగం, సాంఘిక సంక్షేమ శాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం హాస్పిటల్లో ఉన్న విద్యార్థులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా వారిని పరామర్శించలేదని కనీసం ఉన్నామ లేక పోయామా అన్న విషయం కూడా వారికి లేకుండా పోయిందని ఆవేదన వెల్లిబుచ్చారు. తల్లిదండ్రులు చదువు కోసం మమ్మల్ని హాస్టల్లో ఉంచితే ప్రభుత్వాలు కనీసం వారి విధులు మరిచి ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకీ పాల్గొన్నారు.

## కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం

**కడప :కరపత్రం జనవరి 4**
జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసహాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్ లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైన చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపైన సమీక్షించామన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందుల వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత



ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. జగన్ రెడ్డి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా పెన్షన్లను రూ.4 వేలు అందజేస్తున్నామన్నారు.

**త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు..**

త్వరంలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సహాయం పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆశీర్వాదంతో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరొచ్చిందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రమంతా రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఇలా రాష్ట్రమంతటా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**కబ్జారాయుళ్లను ఉపేక్షించం**

జిల్లాలో వేల ఎకరాల్లో భూములు అన్యాక్రాంతయ్యాయని, కబ్జాలపై విచారణ సాగుతోందని, ఆక్రమణలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. గత ప్రభుత్వ హయాం కడపలో కబ్జాలకు అంతేలేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములను కబ్జాలు చేశారన్నారు. తమ ప్రభుత్వం కబ్జాలపై కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రమంతంటా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ సదస్సుల్లో వచ్చిన వినతులకు పరిష్కారాలు సైతం చూపుతున్నామన్నారు. కడప జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 12,425 వినతులు రాగా, వాటిలో 3,884 దరఖాస్తులకు పరిష్కారాలు చూపామన్నారు. మిగిలిన అర్జీలకు త్వరలో పరిష్కారాలు చూపుతామని మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ కార్యకర్తలు...



**కరపత్రం నిజామాబాద్ జిల్లా**
ఈరోజు మాక్లూర్ మండల్ పరిధిలో ఉన్న మాణిక్ బండారు మరియు ముత్యం పెల్లి గ్రామంలో మాక్లూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్ గారి ఆధ్వర్యంలోసీఎం,, సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు అందించడం జరిగినది, పాల్గొన్నవారు, జైల్ సింగ్,, సికిందర్ భాష, టియన్ రెడ్డి,, గుండ్ల స్వామి, లక్కం కిరణ్,, కటిక పోతాది, వినోద్ ,, శ్రీనివాస్ గౌడ్ మరియు ముత్యం పల్లి మాజీ సర్పంచ్ భాస్కర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నరు.

## నూతనంగా ప్రారంబించిన ఫైర్ ఇంజన్ ,



**కరపత్రం బాల్కొండ**
బాల్కొండ మండలంలో ఫైర్ ఇంజన్ మంగళవారం రోజున నూతనంగా ప్రారంభించడం జరిగింది , ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుండ్రతి నడిపి పోశెట్టి మరియు క్యాషియర్ ఆరేపల్లి గంగాధర్ ఇదాన్ రావు అంబటి సాయన్న గౌరి శ్రీనివాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు ,

## వేల్పూర్ : అంతు తెలియని వ్యాధితో కోళ్లు మృతి...

**కలమే నా ఆయుధం వేల్పూర్ జనవరి 4**



వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలో మంగళవారం కొట్టాల గోవర్ధన్ అనే రైతు పౌల్ట్రీ ఫామ్ లో అకస్మాత్తుగా అంతు చిక్కని వ్యాధితో కోళ్లు మృతి చెందాయి. ఈ విషయం తెలిసిన వెంటనే నిజామాబాద్ జిల్లా అధికారి డాక్టర్ గంగాధరయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ జియావుద్దీన్, స్థానిక పశు వైద్య అధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి, సిబ్బంది సురేష్ గంగాధర్ సందర్శించారు. కోళ్ల మృతికి గల కారణాలు తెలుసుకోవడానికి ఈ పౌల్ట్రీ ఫామ్ నుండి రక్తపు నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించారు.

## ఆర్మూర్ నూతన తాసిల్దారు సత్కరించిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులు....



**కరపత్రం జనవరి 4**
మోర్తాడ్ మండల తాసిల్దార్ విధులు నిర్వర్తించిన ఎన్. సత్యనారాయణ బదిలీపై ఆర్మూర్ తహసిల్దార్ వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నూతన తాసిల్దారుగా ఎన్. సత్యనారాయణ బాధ్యతలు చేపట్టడంతో, మంగళవారం రోజున ఆర్మూర్ కు చెందిన మైనార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.కె. బబ్లు, పాషా, ఎస్.డి. ఇర్ఫాన్ లు తాసిల్దార్ని కలిసి పూల మాలలు వేసి, శాలువలు కప్పి, సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి శిబిరం



**కరపత్రం బాల్కొండ జనవరి 4**
బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో మంగళవారం బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ లైన్స్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రవల్లిక 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చాకు లింగం, బాల్కొండ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జ్ఞాన సాగర్ రెడ్డి, సభ్యులు దినేష్ పటేల్, వంశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూఏఈ దేశం దుబాయి లోని మహ్మద్ సల్మాన్ అండ్ లీగల్ కన్సల్టెంట్స్' సంస్థను సందర్శించినా అనిల్ ఈరవత్రి

**కరపత్రం బాల్కొండ జనవరి 4**
యు ఏ ఈ దేశం దుబైలోని ప్రముఖ లీగల్ కన్సల్టింగ్ సంస్థ మహమ్మద్ సల్మాన్ అండ్ లీగల్ కన్సల్టెంట్, సంస్థను మంగళవారం ఈరవత్రి అనిల్ కుమార్



సందర్శించారు ,అరబ్ అడ్వొకేట్ సాద్ మహ్మద్ అల్ మర్జూఖి, భారతీయ న్యాయవాదులు బిందు ఎస్ చెట్టూర్, అశ్విన్ చతుర్వేది లతో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలు వాటి పరిష్కారాల గురించి చర్చించారు,
ఈ సమావేశంలో నంగి దేవేందర్ రెడ్డి, మంద భీంరెడ్డి, సుతారి సత్యం, పబ్బ భూమేష్ తదితరులు పాల్గొన్నారు....

## వేల్పూర్ :కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం...

**కరపత్రం వేల్పూర్ జనవరి 4**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడంతో మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్,సహకార సంఘం డైరెక్టర్ రాజేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్,పడకండి గంగయ్య, చరణ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు స్వరూపా, ఇంద్ర గౌడ్,యూత్ కాంగ్రెస్ కాన్స్టెన్సీయూత్ సెక్రెటరీ రాము కిషన్, సేల్



అధ్యక్షులు రవి, భగవందాస్, వినోద్, మల్లారెడ్డి,మహేందర్, రమేష్,వినోద్, జేమ్స్, చిన్నయ్య, భావన జాను,సురేష్,రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## మోర్తాడ్ నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు...



**కరపత్రం మోర్తాడ్ జనవరి 4**
బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారంరోజున నూతన తాసిల్దారుగా సిహెచ్ కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో మోర్తాడ్ గ్రామానికి చెందిన సీనియర్ యువ కాంగ్రెస్ నాయకులు రమేష్ అర్గుల్ రమేష్ మంగళవారం రోజున రెవెన్యూ కార్యాలయంలో నూతనంగా విచ్చేసిన తాసిల్దార్ సిహెచ్ కృష్ణను కలిసి పరిచయం చేసుకొని, పుష్పగుచ్చాలు అందించి నూతన తాసిల్దార్ సిహెచ్ కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డాక్టరేట్ అవార్డు అందుకున్న మాదారం గ్రామానికి చెందిన దళితరత్నకాసాల అంబదాస్

**– అట్టడుగు స్థాయి నుండి అత్యున్నత స్థాయికి దళితరత్న డా. కాసాల అంబదాస్**
**– గౌతమ బుద్ధుడు, జ్యోతిబాపూలే,**
**– డా,,బి.ఆర్.అంబెద్కర్ స్ఫూర్తిగా సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుడుతా డా. కాసాల అంబదాస్**




**కరపత్రం సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన దళితరత్న కాసాల అంబదాస్, విద్యార్థి దశ నుండి అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతు భారత రాజ్యాంగ హక్కులు ప్రతి పౌరుడికి అందే విధంగా సామాజిక పోరాటలను చేస్తున్న దళితరత్న కాసాల అంబదాస్ కు వీరి సేవలను గుర్తించి ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులోని ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కల్చర్ రిసోర్ఛ్ స్ఫూర్తి అకాడమీ వ్యవస్థాపకులు చైర్మన్ ఆసియా వేదిక అంతర్జాతీయ కల్చర్ రిసర్ఛ్ యూనివర్సిటీ, కో–ఆర్డినేటర్ లైన్ డా,, ఆకుల రమేష్,డా,, గూడూరి చెన్నారెడ్డి ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కల్చర్ రిసోర్ఛ్ స్ఫూర్తి అకాడమీ అడ్వైజరీ కౌన్సిల్ చైర్మన్, డా,,కోడెల మంజుల స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా యన్ జి ఓ కో–ఆర్డినేటర్,శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ నేషనల్ లెవెల్ మ్యూజిక్ డాన్స్ వ్యవస్థాపకులు డా,,నక్క కళా అశోక్ చేతుల మీదుగా సిటీ కల్చరల్ సెంటర్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు సికింద్రాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో దళితరత్న కాసాల అంబదాస్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శిబీ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు చేస్తున్న సామాజిక కార్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసినారు. దళిత రత్న డా,, కాసాల అంబదాస్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, ప్రజాస్వామ్యవాది, స్త్రీల హక్కుల పరిరక్షకుడు, సామాజిక విప్లవ జ్యోతి, పేదల పెన్నిధి, ప్రజా మానవ హక్కుల జనోద్ధారకుడు, డా,,బి.ఆర్ అంబెద్కర్ స్థాపించిన ప్రధాన మాతృ సంస్థ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ను 13 మార్చ్ 1927లో నాగపూర్ కేంద్రంగా స్థాపించినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు స్వర్గీయ ఆది రామకృష్ణ, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ జాతీయ తాజా మాజీ చైర్మన్ సాయమోల్ల చంద్రయ్య, వైద్యనాథ్ ద్వారా 1988లో తీసుకువచ్చినారు. 1994లో ఈ సంస్థలో సభ్యత్వం తీసుకొని గ్రామ, మండల, తాలూకా, జిల్లా, స్థాయిలలో ఉన్నతమైన పదవులు చేపట్టి ఇప్పుడు రాష్ట్ర నిర్మాణ కార్యదర్శిగా కొనసాగుతు కుల,మత,జాతి, ప్రాంత, లింగ, విభేదాలు లేకుండా ఎవరికైనా రాజ్యాంగం ప్రకారం హక్కులు అందకపోతే వారికి హక్కుల కోసం తెలియజేస్తూ, ప్రజా సమస్య పరిష్కారం కోసం సంఘం ముఖ్య నాయకుల పృధ్బలంతో చట్టబద్ధంగా పోరాటాలు చేస్తూ విజయాలు సాధిస్తున్న నాకు నావెన్నంటూ ఉంటూ నేను తలపెట్టిన ప్రతి సామాజిక ఉద్యమానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ, నా విజయాలకు పురుడు పోస్తున్న నా మిత్రుడు నా గురువర్యులు దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్,గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాయొక్క సేవలను గుర్తించి నాకు డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసి, అవార్డు ప్రదానం చేసిన ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కల్చర్ స్ఫూర్తి అకాడమీ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చట్టబద్ధమైన ప్రజా ఉద్యమలకు శ్రీకారం చుట్టి సామాజిక పోరాటాలకు ముందుకు వెళ్లడంలో ప్రత్యక్షంగా ప్రోత్సాహాన్ని అందించిన అమ్మానాన్నలు స్వర్గీయ కాసాల పోచయ్య, స్వర్గీయ కాసాల అక్కమ్మ, నాకు చేదోడు వాదుడుగా ఉంటూ నేను చేసే కార్యక్రమాలకు నన్ను ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న నా ధర్మపత్ని: కె.నీరజ, మా కుమారుడు: కె.రోహిత్ కుమార్ మా కూతురు:కె.నిహారిక లకు ఈ డాక్టరేట్ అవార్డును అంకితమిస్తూ ఇక ముందు ముందు నా మీద ఇంకా భారం పెరిగిందని అలాగే ఇంకా కార్యక్రమాలు చేపడతానని సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలియజేస్తూ నేను తలపెట్టే సామాజిక కార్యక్రమాలు పత్రికల ద్వారా వివిధ ఛానల్ ద్వారా నేను చేసే సేవలను ప్రజలకు చేరవేసి నాకు అనేకమైన అవార్డులు అందుకోవడానికి సంపూర్ణ సహకారం అందించిన మా జిన్నారం మండల పాత్రికేయులకు ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

## జర్నలిస్ట్ రాజశేఖర్ ను పరామర్శించిన ఆదిలాబాద్ సిపిఎం కార్యదర్శి , నవ తెలంగాణ బృందం:

**కరపత్రం పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
జనవరి 4న రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ను ఆదిలాబాద్ సిపిఎం పార్టీ కార్యదర్శి దర్శనాల మల్లేష్, నవ తెలంగాణ మాజీ మేనేజర్ ఏ దయాకర్, ఆదిలాబాద్ నవ తెలంగాణ దినపత్రిక డెస్క్ ఇంచార్జ్ ఆర్ దత్తాత్రి, నవ తెలంగాణ సబ్ ఎడిటర్ జి మహేష్, కె రాజన్న లు మంగళవారం కరీంనగర్ ఆసుపత్రి లో ట్రీట్మెంట్ తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్న రాజశేఖర్ ను పరామర్శించి ఆర్థిక సహాయంగా 9000 రూపాయలు అందించారు. ఆనంతరం మాట్లాడుతూ... ఆయన కుటుంబ ఆర్థిక స్థితి గతులను యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని ధైర్యం కోల్పోకుండా ఉండాలని కోరారు.



## పెద్దపల్లి బస్ స్టేషన్ కు డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ పేరు పెట్టాలి:

**– సహచట్టం కార్యకర్త సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ:**

**కరపత్రం పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ డిపోను మంజూరు చేయడంపై ప్రజలందరు సంతోషాన్ని వ్యక్తం చేశారని బస్సు డిపో ఏర్పడటం వలన మారు మూల గ్రామాలకు కూడా బస్సులు నడిపించే అవకాశం ఉంటుందని బస్సులు ఊరూరా నడపడం వలన ఆ గ్రామాలు అభివృద్ధి దిశగా ప్రయాణిస్తాయని జిల్లా వ్యాప్తంగా ఏ ఏ గ్రామాలలో ఏ ఏ మండలాలలో బస్సుల సౌకర్యాలు లేనటువంటి గ్రామాలకు మండలాలకు బస్సుల సంఖ్యను పెంచి రాకపోకల సౌకర్యాలను కల్పించాలని అంతే కాకుండా పెద్దపల్లి బస్ స్టేషన్ కు డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ బస్ స్టేషన్ గా నామకరణం చేయాలని జిల్లాకు చెందిన సమాచారం హక్కు చట్టం కార్యకర్త, సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ సోమవారం రోజు 3న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తి దరఖాస్తును ఇచ్చారని ఒక ప్రకటనలో తెలిపారు.



## బదిలీపై వెళ్తున్న ఎం ఆర్ ఓ కి సన్మానం

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 4.**
సామాన్య రైతు కుటుంబంలో నుంచి వచ్చి రామగిరి ప్రజల మన్ననలను పొందిన రామగిరి మండల ఎమ్మార్వో బి.రామచందర్ బదిలిలో భాగంగా సుల్తానాబాద్ కు వెళ్తున్న సందర్భంగా గత సంవత్సరంనర కాలం పాటు విశిష్ట సేవలందించినందుకు, అనతి కాలంలోనే ప్రజలలో తనదైన ముద్ర వేశారని, ఉద్యోగంలో భాగమైన బదిలీల సందర్భంగా వెళ్తున్న వారు అక్కడ కూడా ప్రజల అభిమానం పొందాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో రామయ్య పల్లి మాజీ సర్పంచ్ బుదర్థి బుచ్చయ్య, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, కొప్పుల సునీల్ తదితరులు పాల్గొన్నారు



## వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్.....

**– తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము.**

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఫిబ్రవరి 4....**
ఇల్లందకుంట మండల కేంద్రంలో చెల్పూరి రాము. మాట్లాడుతూ. శనివారం రోజున కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 50,65,345 మొత్తం కేంద్ర బడ్జెట్, రైతంగానీ పేద ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని పేద ప్రజలకు ఆసరాగాలేని బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు, 2025-2026 బడ్జెట్ తమ రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప దేశ సమ్మిళిత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్టు లేదని అన్నారు, రైతాంగం ఆదాయాన్ని రెట్టింపు చేసే హామీలో భాగంగా నిధుల కేటాయింపులు లేవని కిసాన్ సామాన్ నిధి ఊసే లేదని, ఎరువులు విత్తనాల సబ్సిడీ గాలికి వదిలేసిందని పంటల బీమా పథకానికి కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా కనీస గిట్టుబాటు ధరల చట్టం ఈ పార్లమెంటులో చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నూతన జాతీయ మార్కెటింగ్ విధానం రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లేవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని అన్నారు. ఎన్నికలు ఉన్నా రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష సరికాదన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనసులోయి అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్టు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. 10 సంవత్సరాల నుండి ఇదే ధోరణినీ ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అని అన్నారు.2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్,2025 ఢిల్లీ బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారని,2026 యూపీ బడ్జెట్,2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నిస్తున్నామని అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంతం ప్రయోజనాలకు విలువ లేదా అని అన్నారు. ఇది కేంద్ర బడ్జెట్ లా లేదని కేవలం మూడు నాలుగు రాష్ట్రాల బడ్జెట్ ఇలా ఉందన్నారు తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏమి సాధించినట్టు అని విమర్శిస్తున్నామని అన్నారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరూపించింది అని అన్నారు. కేంద్ర జిడిపికి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందని అన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బిజెపి చేసింది ఏమీ లేదు అని కేంద్ర బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని అన్నారు. కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యు) బీహార్ లో వివిధ అభివృద్ధి పనులకు రూ.26 వేల కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గాయాలు పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందిందని అన్నారు. ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బీహార్ కు మరిన్ని వరాలజల్లు కురిపించారు. బీహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు, మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్, ఐఐటి పాట్నా విస్తరణ, బీహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, ఫడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు అన్నారు. 8 సీట్లు ఇచ్చి బిజెపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చేయి ఇచ్చారని 8 మంది బిజెపి ఎంపీలు రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయల కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ బిజెపి ఎంపీల వైఫల్యం చెందిన విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు.



## స్వరాష్ట్రంలోనూ స్థానిక పత్రికలపై వివక్ష....

**– స్థానిక పత్రికలకు అండగా ఉంటాం... క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో..**
**– డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్...**



**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి, 04**
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్థానిక పత్రికలు దిక్సూచిలా పనిచేశాయని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ తెలిపారు.మంగళవారం కరీంనగర్ డబ్ల్యూజేఐ కార్యాలయంలో దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,రాష్ట్ర ఏర్పాటు కల సాకారం అయినప్పటికీ, స్థానిక పత్రికల పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు. సమాచార శాఖలో గుర్తింపు కోసం, రేట్ కార్డు కోసం, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రేట్ కార్డు పెంపుదల కోసం స్థానిక పత్రికల యాజమాన్యాలు కళ్ళు కాయలు కాచేలా చూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందన్నారు.స్థానిక పత్రికలకు బాసటగా నిలిచేందుకు, వారి సమస్యలపై ప్రభుత్వంతో ప్రాతినిధ్యం జరిపేందుకు డబ్ల్యూజేఐ సిద్ధంగా ఉందన్నారు. స్థానిక పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలపై ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలోని స్థానిక పత్రికలకు డబ్ల్యూజేఐ మాత్రమే అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఆందోళనలకు సిద్ధమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత శక్తి కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్, డబ్ల్యూజేఐ నాయకుడు దారం జగన్నాథ రెడ్డి, ప్రజా తీర్పు ఎడిటర్ ఎస్. మల్లేష్ రెడ్డి, వుదయం దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గంగం.రాజు, అరుణ కిరణాలు స్టాఫ్ రిపోర్టర్ ఆడెపు లక్ష్మినారాయణ, అక్షరం ఎడిటర్ కొండ్ర విజయ శంకర్, కందెన స్టాఫ్ రిపోర్టర్ దుస్స.గౌరీశంకర్, తెలంగాణ తేజ ఎడిటర్ మొగురం రమేష్, జర్నలిస్టు న్యూస్ పేపర్ జిల్లా ప్రతినిధి టి. నాగరాజు, బతుకమ్మ టివి విడియో జర్నలిస్టు సుమ తదితరులు పాల్గొన్నారు.

## మారు పేర్ల బాధితుల సంఘం పాదయాత్ర:

**కరపత్రం పెద్దపల్లి జిల్లా రామగుండం ఫిబ్రవరి 04:**
సింగరేణి కార్మికుల డిపెండెన్స్ మారు పేర్లు విజిలెన్స్ విచారణ పేరుతో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేయడాన్ని వ్యతిరేకిస్తూ బాధితులు గోలేట్ నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఆరు పేర్ల బాధితుల పాదయాత్ర మంగళవారం రామగుండం మున్సిపల్ జంక్షన్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఆర్ జీ 1.జీ యం ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి ఈ సమస్యలపై ఎస్ఓటు జీ ఎం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.





ఈ కార్యక్రమాల్లో ఇఫ్టు రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, సి ఐ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాజిరెడ్డి, బి ఎం ఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, మారుపేరుల సంఘం బాధ్యులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.